


దక్షిణ
వి.పి.బి. నాయర్ IPS
స్పెషల్ డి.జి. ఆఫ్ పోలీస్

భార్య పుట్టింటికెళ్లి.... సారీ పుట్టింటి కెళ్లడం కోసం ట్రెయిన్ ఎక్కి సరిగ్గా పది నిముషాలవుతోంది. భార్యకు సెండాఫ్ చెప్పి కారు స్వంతంగా డ్రయివ్ చేసుకుంటూ వెడుతున్న సుందరం ఎంతో స్వేచ్ఛగా, హేపీగా ఫీలయ్యాడు.




తన నంతా వాయిగా హెన్‌పెక్‌డ్ అని వెక్కిరిస్తున్నా ఎన్నడూ భార్యను విసుక్కోలేదు. అది తన బలహీనతో మెతకదనమో తనకింకా అర్థంగాలేదు. భార్య ప్రతి చిన్న విషయంలోనూ తల దూర్చడం, తనేం తినాలో, ఎంత తినాలో, ఎలాంటి బట్టలు కట్టుకోవాలో స్వయంగా చెబుతుంటే ఆమె ఆజ్ఞల్ని తు.చ.తప్పకుండా పాటించడం అలవాటయి పోయింది.

ఇద్దరూ కలిసి కార్లో బజారు కెడుతున్నప్పుడు పొరబాటున ఏ అమ్మాయి వైపైనా తానుకొన్ని క్షణాలు చూశాడో.... ఇంతే సంగతులు. ఆ రోజు యింట్లో మూడో ప్రపంచ యుద్ధం సంభవించడం ఖాయం.

మరిప్పుడు... ప్యూపా దశలోంచి గూడును చించుకుని బయటికొచ్చిన సీతాకోక చిలుకలా మనసు విహంగం లేచిపోతోంది. పూవు పూవుపై వాలి మకరందాన్ని గ్రోలాలని ఉవ్విళ్లూరే మధుపంలా ఇన్నాళ్లూ తాను దూరంగా వుంచిన వస్తు వులన్నింటినీ తాకాలని అతడి హృదయం తహ తహలాడుతోంది.

సరాసరి క్లబ్ లోకి దూసుకెళ్లింది కారు. పార్క్ చేసిన సుందరం హుషారుగా క్లబ్ బార్ లోకి అడుగు పెట్టాడు. భార్య పుట్టింటికెళ్లిన స్వాతంత్ర్య శుభ సందర్భాన చీర్స్‌తో గొంతు తడిపాడు. అలా పదకొండింటిదాకా మందుకొడుతూనే వున్నాడు. మరుసటి రోజుకు తనకు తానే సెలవు ప్రకటించేసుకుని కొద్ది సేపు పేకాడాడు. శృంగారపుటాలోచనల్తో మెదడు వేడెక్కి తన సెక్రటరీ మేరీ ఇంటికి బయల్దేరాడు. మేరీతో తాను పొందబోయే పడక సుఖాన్ని నెమరేసుకుంటూ బయల్దేరిన సుందరానికి నిరాశే ఎదురయింది. మేరీ ఇల్లు లాక్ చేసి వుంది. విధి లేక ఇల్లు చేరి బెడ్ రూమ్‌లో వాలిపోయాడు పూర్ సుందరం.

"గది చిమ్మాలి బాబుగారూ! ఇవతలకొస్తారా" — పని మనిషి మంగమ్మ కంఠస్వరం వింటూనే దిగ్గున లేచాడు సుందరం. టైమ్ చూసుకున్నాడు. అప్పటికే ఎనిమిదయింది. నెమ్మదిగా లేచి గది వెలుపలికి వచ్చి వెనక్కి తిరిగి చూశాడు. మంగమ్మ గది చిమ్ముతుంటే పాలబంతుల్లాంటి ఆమె అర్ధ నగ్న కుచద్వయం అతని కళ్లను ఆకర్షించింది. సుందరం వొళ్లు జివ్వుమంది.

మంగమ్మ వైపు పరీక్షగా చూశాడు సుందరం. పొడవాటి జుత్తు, గుండ్రని ముఖం, శంఖం లాంటి మెడ, విశాలమైన బాహు మూలాలు, వక్షాన గజ నిమ్మ సైజులు — మరికొద్ది క్రిందకెడితే వంపులు తిరిగిన నడుము, లోతుగా కన్పించే నాభి స్థానం — మంగమ్మ బట్టలు జాడిస్తోంది. వంటి మీద నీళ్లు పడ్డాయేమో.... చీర తడిసి పిరుదులకు అతుక్కుపోయింది. ట్రాన్స్‌పరెంట్ చీరలోంచి సుందరం కళ్లకు ఆమె ఎత్తయిన పిరుదులూ, అరటి బోదెల్లా నునుపైన తొడలూ కన్పించి ఇన్నాళ్లూ అంతటి అందాన్ని ఎలా మిస్ అయానా అని బాధపడ్డాడో క్షణం.

మంగమ్మ బట్టల్ని తీగెపై ఆరేస్తోంది. రెండు చేతుల్తో షర్టునెత్తి తీగె మీద వేస్తుంటే ఆమె గుండెల మధ్యలో దాక్కున్న మన్మథ మహారాజు సుందరంపై తిరుగులేని బాణాల్ని ప్రయోగించాడు.

"మంగమ్మా....! నువ్ ఉతుకుతుంటే అందం.... అబ్బ వేశావే బంధం" — రేడియో వివిధ భారతి లోంచి పాట వినిపిస్తుంటే సుందరం వళ్లు వేడెక్కింది. పని పూర్తి చేసుకుని ఇంట్లోకొచ్చిన మంగమ్మను "ఇలా రా!" అంటూ పిలిచాడు రొమాంటిక్ హీరో సుందరం. వయ్యారంగా లోనికొచ్చిన మంగమ్మను చేయి పట్టుకుని మీదకు లాగాడు. మంగమ్మ పెనుగులాడే ప్రయత్నం చేయలేదు. సుందరం విజృంభించాడు. మరో రెండు నిముషాలు తరువాత మంగమ్మ నగ్నశరీరం సుందరం శరీరం క్రింద తీయగా నలిగి పోసాగింది.

తొంభయ్యేళ్లకు సరిపడేంత పరిచయం అలా మొదలై చివరికదే ప్రపంచం అన్నంత గాఢంగా పెనవేసుకుపోయింది. సుందరం తన ఫ్యాక్టరీని సెక్రటరీ మేరీని అందర్నీ మరచిపోయాడు. మంగమ్మ ఇంటికెళ్లడం మానేసింది. సుందరం వాత్స్యాయనీ సూత్రాల్ని ఆమెపై ప్రయోగిస్తూ గంటకో నూతన రీతిలో ఆమె అందాల్ని జుర్రుకోసాగాడు.

అలా రెండు వారాలు గడిచాయి. విధి బలీయం గదా మరి! సుందరం భార్య, పిల్లలు ఓ రోజు పొద్దుటే రుసరుసలాడుతూ విచ్చేశారు. యథా ప్రకారం సుందరం బాబు భార్యా విధేయుడై తన సతీవ్రతా ధర్మాన్ని కొనసాగించాడు.

మహాభారత్ టీవీ సీరియల్లోలా కాల చక్రం గిర్రున తిరిగింది.

భార్యకు తెలియకుండా ఓ పెగ్ మందుకొట్టి డిన్నర్ లాగిస్తున్నాడు ది గ్రేట్ బిజినెస్ టైకూన్ సుందరం.

"ఏమండోయ్ .... ఇవేళ పనిమనిషి రాలేదు" చారు వడ్డిస్తూ చెప్పింది భార్యామణి.

"ఎందుకో?" — ముభావంగా అడుగుతున్నట్లు నటిస్తూ అడిగాడు సుందరం

"నెల తప్పిందిట — ఇక పన్లోకి రానని చెప్పింది. దానికివ్వాల్సిన పైకం లెక్క చూసి రేపిస్తానని చెప్పాను. అసలు ——" భార్య చెబుతున్న దేదీ సుందరం చెవికెక్కలేదు. ఏదో తప్పు చేసిన వాడిలా ఫీలయ్యాడు ఆ రాత్రంతా!

మరుసటి రోజు పొద్దుటే నిద్ర లేచి రేడియోలో ప్రసారమౌతున్న సుప్రభాతాన్ని వింటూ పేపర్ చదువుతున్న సుందరం గుండె ఓ క్షణం కొట్టుకోవడం మానేసింది. వాకిట్లోకి అడుగిడుతున్నా మంగమ్మనూ, దాని అత్తనూ చూసిన సుందరానికి ప్రాణాలు పైకే పోయినట్టుగా ఫీలయ్యాడు.

షాక్ తగిలిన వాడిలా కుర్చీలోంచి లేచి కంగారుగా లోపలికెళ్లాడు. "అయిపోయింది — తన పని పూర్తిగా అయిపోయినట్లే! మంగమ్మ కొచ్చిన గర్భానికి తానే కారణమని అల్లరి చేయడానికే వచ్చుంటారు. హే భగవాన్! నన్ను రక్షించు. నువ్ ఎన్నో రూపాల్లో ఎందరో భక్తుల్ని కాపాడావ్! ఇంద్రుడి వేషంలో రేప్‌లు సైతం జేశావ్! పదహారు వేల గోపికల్తో సరసాలాడావ్! ఎట్సెట్రా ఎట్సెట్రా పనులెన్నో జేశావ్ — ఈ వొక్క ఆపద నుంచీ నన్ను కాపాడు......"

"ఏమండోయ్ — మీతోనే పనుండి వచ్చారట! వెళ్లండి" భార్యామణి విసురుగా చెప్పి బాత్ రూమ్ లోకి దూరడంతో విధి లేక భయంభయంగా హాల్లోకి వెళ్లాడు సుందరం. అతణ్ణి చూస్తూనే మంగమ్మ దాని అత్త చేతులెత్తి మరీ నమస్కరించారు. మంగమ్మ అతడి పాదాలపై వాలిపోయింది. ఏదో అఘాయిత్యం చేసి తనను అప్రదిష్ట పాల్జేయడానికి వీళ్లు వచ్చారని భావిస్తున్న సుందరానికిదంతా ఆశ్చర్యం కలిగించింది. మంగమ్మ అత్త తన చేతిలో వుంచిన పదార్థం వైపు జూసి మరింత ఆశ్చర్యపోయాడు సుందరం. ఆకులు, వక్కలతో బాటు రెండు పది రూపాయిల నోట్లు, ఓ యిదు రూపాయిల నోటూ అందులో వున్నాయ్. "ఏమిటిదంతా!" గొంతు పెగుల్చుకుని మరీ అడిగాడు సుందరం. అత్త చెప్ప సాగింది.


"నువ్ దేముడిలాంటోడివి సుందరం బాబూ! దీని కడుపునో కాయగాయాలని చెట్టకూ పుట్టకూ మొక్కాం. ఉపాసాలు సేశాం! పూజలు పునస్కారాలు సేశాం — కనిపించిన సాధులందర్కీ నమస్కారాలు సేశాం! రకరకాల మందులు వాడాం! డాక్టరు పరీక్షలు చేయించాం! బోలెడెంత డబ్బు ఖర్చయిందీ గానీ లాభం లేకపోయింది బాబూ! ఇన్నేళ్లకూ మా తపస్సు ఫలించి మీ దయ వల్ల దాని కడుపునో కాయగాస్తుంది. పేదోళ్లం! రెక్కాడితే గాని డొక్కాడని లేనోళ్లం!! ఏందో — మా శక్తి కొద్దీ దక్షిణ యిచ్చుకుంటున్నాం — కాదని మమ్మల్ని అవమానం సేయకుండా ఈ తాంబూలం, దక్షిణా తీసుకోబాబూ..." ముసల్ది అనర్గళంగా చెప్పుకు పోతోంది.

రిలీఫ్ ఫీలయిన సుందరం వోరగా లోపలికి చూసి దక్షిణ పుచ్చేసుకున్నాడు.

మరి ఎంతయినా దక్షిణ నాయకుడు గదా మరి!

★


# ఈ డీలర్‌కి ఇంతటి ఆనందం ఎందుకు ?




ఈ పోటీ ప్రపంచంలో కొనుగోలుదారులు
ఖచ్చితమైన నాణ్యాన్ని ఎంచుకుంటారు -
ప్రతీ సిమెంట్ కూడా కట్టడానికి
అనుకూలంగానే తయారవుతోంది -
కానీ... 'కట్టడానికి' పటిష్టత చేకూర్చడంలో
సువర్ణ సిమెంట్‌దే ప్రప్రథమ స్థాయి -
అలాంటి నాణ్యమైన సిమెంట్ త్వరితంగా,
సులభంగా విక్రయించడం డీలర్‌కి ఎంతో
లాభదాయకం కదా !
కొనుగోలుదారు కోరుకునేది
అందించడమే అతని
వ్యాపారాభివృద్ధి రహస్యం.

సువర్ణ సిమెంటు -
అత్యున్నతమైన సిమెంట్

Sobhagya

బ్రాంచీలు : విజయవాడ : ఫోన్ : 470235 విశాఖపట్నం-ఫోన్ : 61738, బెంగుళూరు : 16, బుల్ టెంపుల్ వీధి, బసవన గుడి, ఫోన్ : 627385, మద్రాసు: 154, నార్త్ ఉస్మాన్ రోడ్; టీ. నగర్, ఫోన్ : 446157, ఒరిస్సా : గోడౌన్ నం 16, జమల్ హిల్స్, గూడ్స్ షెడ్ రోడ్, ఖెరహమ్‌పూర్ : ఫోన్ : 3783 P.P. ప్లాట్ నం. 474 మరియు 475, భువనేశ్వర్-751 810, ఫోన్ : 68561/68562 P.P.

**సువర్ణ సిమెంట్స్ లిమిటెడ్**
6-3-682, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 482.
ఫోన్స్ : 210405, 210326, 210149